# Telugu Paper - II

Time : $2\frac{1}{2}$ Hours ] **PARTS – A & B** [ Max. Marks : 50

Time : 2 Hours ] **PART – A** [Marks : 30

## మొదటి భాగము

**అ) ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు 10 వాక్యాలకు మించకుండా సమాధానం వ్రాయండి.** **5**

1. పార్వతీశం ఇంగ్లాండులో ఏయే ఇబ్బందులు కలుగవచ్చునని ఊహించాడు ?
2. పార్వతీశం వ్యక్తిత్వమెట్టిది ?

**ఆ) ఈ క్రింది వానిలో ఒక పాత్ర స్వభావాన్ని గూర్చి 6 వాక్యాలకు మించకుండా సమాధానం వ్రాయండి.** **3**

3. చెన్నపట్నం రైల్వేస్టేషన్‌లో పార్వతీశాన్ని ఆహ్వానించిన బండివాళ్లు.
4. నిడుదవోలు స్టేషన్‌లో టికెట్లు ఇచ్చే గుమాస్తా.

**ఇ) ఈ క్రింది వానిలో ఒక సన్నివేశం ద్వారా మీరు తెలుసుకున్నదేమిటో 6 వాక్యాలకు మించకుండా వ్రాయండి.** **3**

5. కొలంబో నుండి పార్వతీశం తన తండ్రికి రాసిన ఉత్తరం ద్వారా మీరు తెలుసుకొన్నదేమిటో చెప్పండి ?
6. ఆడవాళ్ల టోపీ కొని పార్వతీశం పడిన బాధలను బట్టి మీరేమి గ్రహించారు ?

## రెండవ భాగము

**అ) ఈ క్రింది సన్నివేశాలలో ఒకదానిలో మీరు ప్రత్యక్ష భాగస్వామి అయితే ఏమి చేసేవారో ఊహించి 6 వాక్యాలకు మించకుండా వ్రాయండి.** **3**

7. ఇంగ్లాండు ప్రయాణానికి ముందు ఏర్పాట్లు చేసుకొన్న పార్వతీశం స్థానంలో మీరుంటే ఏం చేసేవారు ?
8. ట్యూటికోరన్‌లో సామాను తనిఖీ చేసే అధికారి స్థానంలో మీరుంటే ఏం చేసేవారు ?

**ఆ) ఈ క్రింది సంఘటనలలో ఒకదానిని 6 వాక్యాలకు మించకుండా పూరించండి.** **3**

9. నా పేరు స్టీమరు మీద నున్న వాళ్ళెవ్వళ్ళూ నోట పట్టలేకపోయారు. ............ కిటికీలో నుంచి అవతల పారేశాను.
10. ఎక్కడెక్కడ దెబ్బలు తగిలినవో తరువాత చూసుకోవచ్చునని పార్వతీశం రైలెక్కాడు ............ పార్వతీశం మొర్రో అన్నాడు.

**ఇ) ఈ క్రింది వానిలో ఒక అంశంపైన 15 వాక్యాలకు మించకుండా వ్యాసం వ్రాయండి.** **5**

11. పర్యావరణ పరిరక్షణ
12. కంప్యూటర్ విద్య – ఆవశ్యకత
13. గ్రంథాలయాలు

**ఈ) ఈ క్రింది వానిలో ఒక అంశంపైన లేఖ వ్రాయండి.** **5**

14. వేసవి సెలవులను ఎలా గడపాలనుకొంటున్నావో తెలుపుతూ మిత్రునికి లేఖ.
15. దొంగిలించబడిన సైకిలు గురించి పోలీసు అధికారికి లేఖ.
16. నీవు నీ స్నేహితులతో కలిసి చేసిన విహారయాత్రను గూర్చి మీ తండ్రికి లేఖ.

**ఉ) ఈ క్రింది జాతీయాలలో మూడింటిని సొంతవాక్యాలలో ప్రయోగించండి.** **3**

17. భగీరథ ప్రయత్నం
18. కత్తిమీద సాము
19. తండోపతండాలు
20. పుంఖానుపుంఖాలు
21. ఆటపట్టించు

www.eenadupratibha.net

Time : $\frac{1}{2}$ Hour ] **PART – B** [Max. Marks : 20

## మొదటి భాగము

**అ) ఈ క్రింది గద్యభాగాన్ని చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** 4

ఎయిడ్స్ అనేది నేడు అతిభయంకరమైన వ్యాధిగా పరిణమించింది. ఇది హెచ్.ఐ.వి. వల్ల సంభవిస్తుంది. హెచ్.ఐ.వి. అంటే హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ అని. ఇది మనిషిలోని రోగనిరోధక శక్తిని క్షీణింపజేసే సూక్ష్మక్రిమి. ఎయిడ్స్ వ్యాధి మొదట 1981లో అమెరికాలో కనిపెట్టబడింది. ఇప్పుడు మన దేశంలో లక్షల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ వ్యాధి సోకినవారితో కరచాలనం చేసిన, ఆడిన, పనిచేసిన ఈ వ్యాధి సోకదు. కాబట్టి ఎయిడ్స్ ఉన్న వారిని కూడా జనసామాన్యంలో కలుపుకొని వారిలో ఆత్మస్థైర్యం పెంచాలి.

ప్రశ్నలు :

1. నేడు అతి భయంకరమైన వ్యాధిగా పరిణమించినది ఏది ?
2. హెచ్.ఐ.వి. అనగానేమి ?
3. ఎయిడ్స్ వ్యాధి మొదట ఏ దేశంలో కనిపెట్టబడింది ?
4. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులలో ఎలా ఆత్మస్థైర్యం పెంచాలి ?

**ఆ) ఈ క్రింది పద్యాన్ని చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** 4

అక్షరంబు పలయు కుక్షి జీవనులకు
నక్షరంబు జిహ్వ కిక్షురసము
అక్షరంబు తన్ను రక్షించుగావున
నక్షరంబు లోక రక్షితంబు

ప్రశ్నలు :

5. మానవులకు కావలసినది ఏది ?
6. అక్షరము జిహ్వకు ఎటువంటిది ?
7. అక్షరము దేనిని రక్షించును ?
8. ఈ పద్యానికి శీర్షికను సూచించండి.

## రెండవ భాగము

**అ) ఈ క్రింది వాక్యాలను ఆధునిక వచనంలోకి మార్చి వ్రాయండి.** 2

9. పురుషుడు న్యాయము తప్పక విద్యాధనంబులు గడింపవలెను.
10. అక్కడ నున్న నౌకరులందరును నవ్వినారు.

**ఆ) ఈ క్రింది వాక్యాల్లో క్రియను మార్చి, వ్యతిరేకార్థక వాక్యాలుగా వ్రాయండి.** 2

11. రైతు బజార్లలో కూరగాయలు చౌకధరకు లభించుచున్నవి.
12. ప్రపంచమంతా జ్ఞాన ప్రకాశాన్ని పొందాలి.

**ఇ) ఈ క్రింది పరోక్ష కథనాన్ని ప్రత్యక్ష కథనంలోకి మార్చండి.** 2

13. తన పుస్తకాలూ, కాగితాలూ ఏవని ఎవరు తీశారని అంబేద్కర్ కేకలు వేసేవాడు.

**ఈ) ఈ క్రింది వాక్యంలో క్రింద గీతగీసిన మాటను ప్రధానంగా చేస్తూ, వాక్యాన్ని తిరిగి వ్రాయండి.** 1

14. నేను <u>పదవ తరగతి వరకు</u> హైదరాబాదులో చదువుకొన్నాను.

**ఉ) ఈ క్రింది కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యంగా మార్చండి.** 1

15. తెలుగులో కవిత్రయముచే మహాభారతం రచింపబడింది.

**ఊ) ఈ క్రింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చండి.** 1

16. తాత బొండుమల్లెలు కోశాడు. తాత వాటిని అమ్మి డబ్బు తెచ్చాడు.

**ఋ) ఈ క్రింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చండి.** 1

17. ఈ సంవత్సరము వర్షాలు బాగా పడ్డాయి. ఈ సంవత్సరం పంటలు పండలేదు.

**ౠ) ఈ క్రింది వానిలో రెండు జాతీయాలను వివరించండి.** 2

18. ఉడుంపట్టు 19. విచ్చలవిడి 20. చేజారిపోవు

www.eenadupratibha.net